మంగళ వారం
9-1-2024
సంపుటి - 09,
సంచిక - 426
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra P

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# ఆరుగ్యారెంటీల అమలుకు కేబినేట్ సబ్‌కమిటీ

## ఆరు గ్యారెంటీలపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష



- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఏర్పాటు
- వందరోజుల్లో హామీల అమలుకు కట్టుబడి ఉన్నామన్న మంత్రులు

**హైదరాబాద్, జనవరి 8 (సమ సమాజం):** ఆరు గ్యారెంటీల అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. సబ్ కమిటీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించ నున్నారు. సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరించనున్నారు. ప్రజాపాల నపై సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీల అమలుపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామిన కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వాటి అమలు కోసం సబ్ కమిటీని వేసినట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిజమైన లబ్దిదారులకు అభయహస్తం పథకాలు అందిస్తామన్నారు. ఎన్నికల హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇదిలా ఉండగా.. డిసెంబర్ 28 నుంచి ఈ నెల 6 వరకు ప్రజాపాలనలో రాష్ట్రవ్యాప్తంగా 1,24,85,383 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఐదు పథకాల కోసం 1,05,91,636 దరఖాస్తులు రాగా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. 16,392 పంచాయతీలు, 710 మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన గ్రామసభలను జరిగాయి. హామీల అమలులో ఎన్నికల కోడ్ వచ్చే వరకు టైం పాస్ చెయ్యబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అభయహస్తం హామీలకు సంబంధించి 1.05 కోట్ల దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రతి గ్రామం నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ప్రజాపాలనపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష ముగిసిన అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 40 రోజుల్లో నెరవేరుస్తామని ఎక్కడా చెప్పలేదని మంత్రి స్పష్టం చేశారు.

4వ పేజీలో...



## మహిళల ఉచిత బస్ ప్రయాణంలో ఇబ్బందులు

ఒరిజనల్ ఆధార కార్డు ఉంటేనే అనుమతిస్తామన్న ఎండి



**హైదరాబాద్, జనవరి 8 (సమ సమాజం):** టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికులు ఒరిజనల్ ఆధార్ ఉంటేనే

4వ పేజీలో...

## దేశంలో బిజెపికి అనుకూల వాతావరణం

మరోమారు ప్రధానిగా మోడీ కావాలని ఆకాంక్ష

దేశం యావత్తూ మోడీకి అనుకూలంగా ప్రజలు

తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 8 (సమ సమాజం):** దేశంలో బీజేపీకి సానుకూలమైన వాతావరణం ఉందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు కిషన్‌రెడ్డి సమక్షంలో నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్, హైదరాబాద్ జిల్లాకు చెందిన వివిధ పార్టీల్లోని నేతలు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి కిషన్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ప్రధానమంత్రి

4వ పేజీలో...

## కాంగ్రెస్ పాలనలో అబద్దాల ప్రచారం

బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 8 (సమ సమాజం):** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అబద్దాలు ప్రచారం చేస్తున్నారని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం నాడు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ నేతలు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. కాంగ్రెస్

4వ పేజీలో...

## బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు

11మంది దోషుల విడుదల కుదరదని వెల్లడి

గుజరాత్ ప్రభుత్వ నిర్ణయం చెల్లదని స్పష్టీకరణ

జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని సుప్రీం ఆదేశం



4వ పేజీలో...

## విడివిడిగా ఎమ్మెల్సీ ఎన్నికలు

రెండు సీట్లూ కాంగ్రెస్‌కు దక్కే ఛాన్స్

ఎమ్మెల్సీ, నాటినేటెడ్ పోస్టులకు పోటీ



4వ పేజీలో...

## అయోధ్యలో వివాదాస్పద కట్టడం కూల్చివేత

50మంది కరసేవకుల కుటుంబాలకు ఆహ్వానం

ప్రముఖులకు ముందే అయోధ్య ఆహ్వానాలు



**అయోధ్య, జనవరి 8 (సమ సమాజం):** అయోధ్య రామజన్మభూమిలో మరో రెండు వారాల్లో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట జరగనుంది. దేశంలోనే గాక విదేశాల్లో ఉన్న ప్రముఖులకు శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ ఆహ్వానిస్తోంది. ఒక్కొక్కరికి స్వయంగా ఇన్విటేషన్

4వ పేజీలో...

# మరోమారు అక్కసు వెళ్లగక్కిన కెటిఆర్

## కాంగ్రెస్‌వి 420 హామీలంటూ విమర్శలు





**హైదరాబాద్, జనవరి 8 (సమ సమాజం):** మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ మరోమారు నోరు పారేసుకున్నారు. అధికారం పోవడంతో అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్నారు. కాంగ్రెస్ ఇచ్చినవి 6 గ్యారంటీలు కాదు... 420 హామీలని ఫైరయ్యారు. గతంలోనే ఓ బుక్‌లెట్ విడుదల చేసి తన అక్కసు చాటుకున్న కెటిఆర్ తాజాగా మరోమారు నిజామాబాద్ పార్లమెంటె సెగ్మెంట్ సమీక్షలో సైతం ఇదే విషయం ప్రకటించారు. కాంగ్రెస్ హామీలపై తన అక్కసు వెళ్లగక్కారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా హామీలను ఇచ్చిందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చాలా హామీలపై మాట దాటేస్తుందని కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీ

4వ పేజీలో...

## గత ప్రభుత్వ హయాంలో సర్వనాశనం



ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**మహబూబాబాద్, జనవరి 8 (సమ సమాజం):** గత ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనమైందని.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. సోమవారం

4వ పేజీలో...

## అప్పుల పేరుతో కాంగ్రెస్ కాలయాపన

ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారో చెప్పాలి

ప్రజలను మోసం చేస్తే ఊరుకునేది లేదు

బిజెపి కార్యదర్శి బండి సంజయ్ వెల్లడి



**హైదరాబాద్, జనవరి 8 (సమ సమాజం):** అప్పుల పేరుతో కాంగ్రెస్ కాలం వెళ్లదీస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. సోమవారం నాడు బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని అన్నారు. వందరోజుల్లో ఎలా అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలి. కొత్త ప్రభుత్వమని కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం

3వ పేజీలో...

# పెడబొబ్బలతో నిజాలను దాచలేరు !

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన అంతా అస్తవ్యస్తంగా ఉందన్న విషయం మెల్లగా ప్రజలకు అర్థం అవుతోంది. గోబెల్స్ ప్రచారాలతో ఊదరగొట్టిన కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు, వందిమాగధులు ఇప్పుడు గట్టిగా సమాధానం చెప్పలేక పోతున్నారు. అప్పుల గురించి అడిగితే ఎదురుదాడి చేస్తున్నారు. అస్తవ్యస్థ పాలన గురించి నిగ్గదీస్తే కాంగ్రెస్ హామీలంటూ గగ్గోలు పెడుతున్నారు. వీరికితోడు బిజెపి కూడా స్వరం పెంచింది. కాళేశ్వరంపై విచారణను సాగించడాన్ని స్వాగతించకుండా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. సిబిఐ విచారణ చేయించాలని అడ్డుపుట్టలు వేస్తున్నారు. విచారణ ఏదన్నద ఇముఖ్యం కాదు.. విచారణ సక్రమంగా జరగాలి. నిజంగానే కెసిఆర్ అవినీతిపై విచారణ చేయించాలన్న చిత్తశుద్ది బిజెపికి ఉంటే రాష్ట్రప్రబుత్వానికి సహకరించాలి. హుందాతనం కాపాడుకోవాలి. కానీ బిఆర్ఎస్‌కు వంతపాడేలా అప్పుడే విమర్శలు చేయడం సహించరాని విషయం. అలాగే బిఆర్ఎస్ తన పెడబొబ్బలతో ప్రజలను నమ్మించలేరు. ఎందుకంటే ప్రజలు నమ్మలేదు కనకనే బిఆర్ఎస్‌ను ఓడించారు. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లో పాడుస్తామని బిఆర్ఎస్ నేతలు ముందుకు వస్తున్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు నవ్వుకునేలా ఉన్నాయి. పదేళ్లపాటు ప్రజలకు దూరంగా..ప్రజలు వద్దనుకున్న నాయకుడు ఇప్పుడు ప్రజల్లోకి వెళతారని పార్టీ నేత హరీష్ రావు ప్రకటించారు. నిజంగానే ప్రజల్లోకి వెళ్లగలిగితే మంచిదే. కానీ వెళ్లేముందు శ్వేతపత్రా లపై, అప్పులపై, ఆస్తులపై నిజాలు వెల్లడించేలా ముందుకు సాగాలి. ప్రజలను బురిడీ కొట్టించేందుకు కాకుండా వాస్తవాలు చెప్పగలగాలి. ఎందుకంటే ఇప్పటి వరకు బిఆర్ఎస్ నేతలు అబద్దాలతోనే తమ రాజకీయం గడిపారు. ప్రభుత్వం మారినా అబద్దాలతోనే ముందుకు సాగుతున్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయతో అక్రమాలకు తెరతీసి వేలకోట్లు దుర్వినియోగం చేశారు.అంతుకుమించి అన్నట్లుగా కాళేశ్వరం లో లొసుగులు బయటపడ్డాయి. అబద్దాలు చెప్పి ప్రజల ఓట్లను కొల్లగొట్టడం సాధ్యం కాదని గుర్తించాలి. రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ దృష్టి సారించింది. తుంటి ఎముకకు ఆపరేషన్ చేయించుకున్న బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ గత కొద్ది రోజులుగా తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఫిబ్రవరి నుంచి కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని హరీష్ రావు ప్రకటించారు. అంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికే అని వేరుగా చెప్పాల్సి న పని లేదు. తెలంగాణ భవన్‌లోను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారని, గులాబీ నేతలకు, కార్యకర్తలను కలుస్తారని ఆ పార్టీ ముఖ్య నేతలు ప్రకటిస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే పార్లమెంట్ ఎన్నికల ముందు క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపడం, ప్రజల్లోకి వెళ్లి రాజకీయాలు చేసేందుకు సిద్దమవుతు న్నట్లు తెలుస్తోంది. ఓ ప్రాంతీయ పార్టీగా ఇలా చేయాల్సిందే. ప్రజల్లో ఉండాల్సింది. ఓట్లు అడగాల్సిందే. కానీ గత పదేళ్లలో ఇది జరగలేదనే ప్రజలు దూరం పెట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ-కాంగ్రెస్‌లకు దీటుగా ప్రచారం చేయడాన్ని ఎవరూ కాదనలేరు. అలాగే అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం కూడా సిగ్గుచేటు. పదేళ్లలో ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేక పోయిన బిఆర్ఎస్ అప్పులకుప్పను తయారు చేసింది. ఇలాంటి వారికి ఎదుటి పక్షాలను విమర్శించే అర్హత లేదు. చేసిన తప్పులను ఒప్పు కుంటే ప్రజలు కూడా ఆశీర్వదిస్తారు. ఇకపోతే పోయిన పరువును కాపాడుకునే ప్రయత్నాల్లో భాగంగానే పార్లమెంట్ ఎన్నికల్లో బలపడాలని బిఆర్ఎస్ చూస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తే ట్లు రాలుతాయని అనుకుంటున్నారు. బలమైన అభ్యర్థులను బరిలో దింపాలన్న యోచనలో గులాబీదళం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం గెలిచిన ఎమ్మెల్యేలు, ఓడిపోయిన వారిలో ముఖ్యులను బరిలోకి దింపే యోచనలో ఉన్నట్లు సమాచారం. అవసరం అయితే కేసీఆర్ సహా కేటీఆర్ కూడా పార్లమెంట్‌కు పోటీ చేసే అవకాశం లేకపోలేదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ దిశగా కేసీఆర్ ఆలోచిస్తున్నట్లు ఆ పార్టీలో చర్చ సాగుతోంది. ప్రస్తుత ఓటమి నుంచి పార్టీ క్యాడర్‌ను బయట పడేయాలంటే కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని భావిస్తున్నారు. అందులో భాగంగా మల్కాజ్‌గిరి స్థానం నుండి కేటీఆర్, మెదక్ నుండి కేసీఆర్, కరీంనగర్ నుండి వినోద్ కుమార్, పోటీ చేస్తారని భావిస్తున్నారు. బిఆర్ఎస్ ముఖ్య నేతలు పార్లమెంట్ బరిలో దిగాలని, ఎక్కువ స్థానాలు గెలవడం ద్వారానే శాసనసభ ఎన్నికల్లో కోల్పోయిన ప్రాభవం పార్టీకి మళ్లీ దక్కుతుందని భావిస్తున్నారు. అయితే ఎన్నికల్లో పోటీకి ప్రాతిపదిక ఉండాలి. ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారో చెప్పాలి. ఎందుకు పదేళ్లపాటు ప్రజలను డార్క్‌లో పెట్టారో చెప్పాలి. ఎందుకు నిరంకుశంగా వ్యవహరించారో చెప్పగలిగే ధైర్యం చేయాలి. ఎక్కువ సంఖ్యలో ఎంపీలు పార్టీ నుండి గెలిస్తే జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించవచ్చన్నవ్యూహంతో గులాబీదళం ఉన్నట్లు పార్టీ ముఖ్యనేతలు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. బిజెపితో పొత్తుకు అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. బిజెపి కూడా బిఆర్ఎస్‌లాగానే విమర్శలు చేయడం సిగ్గుచేటు. బిఆర్ఎస్ అవినీతిపై గంభీరమైన ఉపన్యా సాలు ఇచ్చిన నేతలు ఏనాడూ విచారణకు ఆదేశించలేదు. కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎం అంటూ ప్రగల్భాలు పలికిన నేతలు విచారణ చేయించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత వారు విచారణకు ఆదేశిస్తే.. దానిని స్వాగతించకుండా సిబిఐ విచారణ చేయించలేదని కిషన్ రెడ్డి అనడం బిఆర్ఎస్‌ను వెనకేసుకుని రావడం తప్ప మరోటి కాదు. సిబిఐ విచారణల్లో ఎన్ని నిజాలు రాబట్టారో చేపట్టాలి. అవినీతిని విచారించడం ముఖ్యం. అందుకు కేంద్రం కూడా సహకరించాలి. అలాగే రాష్ట్ర అభివృద్ది కోసం కిషన్ రెడ్డి కూడా తనవంతు సహకారం అందించి హుందాగా వ్యవహరించాలి. రాష్ట్ర అభివృద్ది విషయంలో రాజకీయాలు తగవు.

## బిల్కిస్ బానో కేసు దోషుల విడుదలను రద్దు

### సుప్రీం తీర్పును స్వాగతించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,జనవరి 8 (సమ సమాజం): బిల్కిస్ బానో కేసు దోషుల ముందస్తు విడుదలను రద్దు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్' లో స్పందించారు. మహిళల పట్ల నిబద్ధత విషయంలో సుప్రీంకోర్టు తీర్పు బలమైన సందేశాన్ని ఇస్తోందని తెలిపారు. ఇలాంటి ప్రతి తీర్పు మహిళలకు అండగా నిలుస్తుందనడానికి ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు. న్యాయం గెలిచిందని స్పష్టం చేశారు. కాగా, బిల్కిస్ బానో దోషులను ముందస్తు విడుదల విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు సరికాదని, వాటిని రద్దు చేయాలని కోరుతూ గతేడాది మే నెలలో అప్పటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిన సంగతి తెలిసిందే.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జిఎంఆర్



**సంగారెడ్డి, జనవరి 8 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం జాతరలు జరపడం ఆనవాయితీ అని తెలిసిందే సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని పోచారం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం జాతరలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పటాన్చెరు ప్రజలకు ఎల్లప్పుడూ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నామన్నారు.ఈ కళ్యాణ మహోత్సవంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్ పాలనతో బిఆర్ఎస్ నేతల అసహనం

### ప్రజాస్వామ్య పాలనను జీర్ణుకోలేరా■హరీష్ రావు, కెటిఆర్‌పై బండ్ల గణెళిశ్ ఆగ్రహం



హైదరాబాద్, జనవరి 8 (సమ సమాజం): సిఎం రేవంత్ రెడ్డి పాలనపై ఈర్ష్యపెంచుకోవడం మినహా బిఆర్ఎస్ నేతలు చేసేదేమీ లేదని సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్లగణెళిశ్ మండిపడ్డారు. ముఖ్యంగా కెటిఆర్,హరీష్ రావులకు మింగుడు పడడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం నెలరోజుల పాలనపై నటుడు, సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్లగణెళిశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చాలా బాగుందని, గొప్పగా, అద్భుతంగా, ప్రజలందరూ మెచ్చుకునే విధంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన హైదరాబాద్, గాందీభవన్‌లో మీడియతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మీడియా సమావేశంలో దారుణంగా మాట్లాడారన్నారు. అసూయ, ద్వేషంతో మాట్లాడారని, ఒక రోజు హరీష్ రావు, మరో రోజు కేటీఆర్, ఇంకో రోజు గ్యాప్ ఇచ్చి కవిత మాట్లాడతారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు ప్రగతిపథంలో దూసుకుపోతున్నారని అన్నారు. వంద రోజుల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల పప్పులుడకవని హరీష్ రావు అన్నారని, అదే వంద రోజుల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో బిర్యానీ, చికెన్ అన్నీ ఉడుకుతాయని బండ్ల గణెళిష్ అన్నారు. వంద రోజుల తర్వాత కాంగ్రెస్‌ను హరీష్ రావు ఏమీ చేయలేరని అన్నారు. నియంతృత్వ పాలనకు పాతరేసి, ప్రజాపాలన తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో కొన్ని లక్షల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని, ఆరోగ్య బీమా రూ. 10 లక్షలు చేశామని, సీఎం రేవంత్ రెడ్డి నీతివంతమైన పాలన అందిస్తున్నారని బండ్ల గణెళిష్ అన్నారు. నెల రోజుల్లో ఇంత గొప్పగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తుంటే.. హరీష్ రావు ఎందుకింత ఈర్ష్య పడుతున్నారని బండ్ల గణెళిష్ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కాంగ్రెస్ మంత్రులు దర్యాప్తు చేస్తున్నారని, డెమొక్రసీ అంటే ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తోందన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌లా కాకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రతి రోజు ప్రజలకు, నాయకులకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంతమంది మంత్రులు ప్రెస్ మీట్ పెట్టారో చెప్పాలని బండ్ల గణెళిష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలరోజులే అయిందని అర్థం చేసుకోకుండా హరీష్ రావు, కేటీఆర్ ప్రతి రోజు ప్రెస్ మీట్‌లు పెట్టి ఏం చేస్తారని ప్రశ్నించారు. అధికారుల నియాకాల్లో కూడా తమ ప్రభుత్వం సమ సమాజం పాటించిందని, బంధుప్రీతి, కుల, రాగద్వేషాలకు అతీతంగా సమర్థవంతమైన, నిజాయితీ గల అధికారులను నియమించామని బండ్ల గణెళిష్ పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలు మెచ్చుకునే విధంగా ప్రజాపాలన జరుగుతోందని, ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి, మంత్రులు ప్రజాపథం వైపుకు దూసుకుపోతున్నారని బండ్ల గణెళిష్ అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, కేటీఆర్‌కు ఈర్ష పిక్ స్టేజ్‌కు చేరుకుందన్నారు. ఈ పది సంవత్సరాలు ఏం చేశారు? తెలంగాణకు రావలసిన హామీలపై ఏమైనా కేంద్రంతో కొట్లాడారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులతో మాట్లాడుతూ తెలంగాణకి రావలసిన నిధుల కోసం పోరాటం చేస్తున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క స్థానం కూడా గెలవదని జోష్యం చెప్పారు. రాష్ట్రపతి వస్తే స్వాగతం పలకడానికి కూడా మీ ముఖ్యమంత్రి వెళ్లలేదని, మాజీ రాష్ట్రపతి వస్తే మా సీఎం వెళ్లారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ అందుబాటులో ఉందని, ఏ సమస్య ఉన్న ప్రజలు సచివాలయంకు వెళ్తున్నారని బండ్ల గణెళిష్ వ్యాఖ్యానించారు.త

## ఎఫ్‌సిఐకి బియ్యం పంపిణీని త్వరగా చేపట్టాలి

### కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో మంత్రి, సీఎస్ వీడియో కాన్ఫరెన్స్.

ఈ నెల 31వ తేదీలోగా లక్ష్యం పూర్తి చేయాలి. ■పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపుపై చర్యలు



హైదరాబాద్,జనవరి8జనవరి 8 (సమ సమాజం):ఈ నెలాఖరులోపు భారత ఆహార సంస్థకు బియ్యం పంపిణీని వేగవంతం చేయాలని పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇతర అధికారులతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల సంస్థ, ఎఫ్‌సిఐ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కస్టమ్ మిల్లింగ్‌ను వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, రైస్ మిల్లర్ల ద్వారా బియ్యం ఎఫ్‌సిఐకి అందజేయాలని అన్నారు, పౌర సరఫరాల శాఖ నుండి ఎఫ్‌సిఐకి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో అక్కడ కేంద్ర ప్రభుత్వ అధికారులు పెద్ద మొత్తంలో బియ్యం కేటాయింపులు అడిగారని, అయితే డెలివరీలలో పనితీరు తక్కువగా ఉందని ఫిర్యాదు చేశారని వివరించారు. పౌర సరఫరాల సంస్థ జనవరి 31 నాటికి 7.83 లక్షల మెట్రిక్ టన్నుల వానాకాలం బియ్యం యాసంగి సీజన్‌కు 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరాలో ఆలస్యం జరుగకూడాదని అధికారులను ఆదేశించారు. దీని కోసం తెలంగాణ మిల్లర్లందరూ రాబోయే రోజులలో దాదాపు 42 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు అందించేందుకు పౌరసరఫరాల సంస్థ రుణాలు తీసుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ పెట్టుబడిని తిరిగి పొందడం అనేది మిల్లర్లు అవసరమైనంత నాణ్యతలో ఎఫ్‌సిఐకి బియ్యాన్ని పంపిణీ చేయడంపై ఆధారపడి ఉంటుందని ,జాప్యం జరిగితే కార్పొరేషన్‌కు పెద్ద ఎత్తున నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. గత 9-10 సంవత్సరాలలో రూ. 58,000 కోట్ల అప్పులు, రూ. 11,000 కోట్ల నష్టాల వలన సివిల్ సప్లైపై భారం పడిందని అన్నారు. ఆలస్యం చేయడం వలన అదనంగా దాదాపు రూ. 3,000 కోట్ల వార్షిక వడ్డీ భారం పడనుందని అన్నారు. సకాలంలో బియ్యం పంపిణీ చేయకుండా మిల్లర్లు పెద్దఎత్తున నిల్వలు ఉంచుకోవడం వల్ల లాభం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎఫ్‌సీఐకి నిర్ణీత పరిమాణంలో సీఎంఆర్ బియ్యాన్ని పంపిణీ చేయడంలో జాప్యం చేయడం వల్ల భవిష్యత్తులో తెలంగాణకు కేటాయింపులపై తీవ్ర పరిణామాలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. ఎఫ్‌సిఐకి సకాలంలో బియ్యం పంపిణీ చేసేందుకు విధానాలను మెరుగుపరచాలని, ప్రక్రియను క్రమబద్ధీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, అధికారులకు విజ్ఞప్తి చేస్తూ, రైతులకు, రాష్ట్ర ఆర్థిక మరియు పౌర సరఫరాల కార్పొరేషన్ యొక్క భవిష్యత్తు కోసం బియ్యం పంపిణీకి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. లక్ష్యం గడువుకు 21 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, లక్ష్యాన్ని సాధించడానికి రోజు వారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన ప్రతిపాదించారు. దీనికి తోడు పీడీఎస్ బియ్యం నాణ్యత లోపించడంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రాలు కిలో రూ.39కి కొనుగోలు చేసిన బియ్యాన్ని రీసైకిల్ చేయడం లేదా ఇతర అవసరాలకు మళ్లించడం జరుగుతోందని ఆయన గుర్తించారు. పేదలను చేరుకోవడంలో ణిజ్యీకరణను నిరోధించడంలో దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అధిక ధరలకు ఎగుమతి చేసేందుకు మిల్లర్లు పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి రీసైక్లింగ్ చేస్తున్నారనే వార్తలను ప్రస్తావించగా, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కేసులను అత్యంత సీరియస్‌గా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో బియ్యం బస్తాకు 4-5 కిలోల తక్కువ బియ్యం అందుతున్నట్లు రేషన్ షాపు యజమానుల నుంచి వచ్చిన ఫిర్యాదును కూడా మంత్రి ప్రస్తావించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రేషన్ షాపుల యజమానులు ఎందుకు నష్టపోవాల్సి వస్తుందని, దీనిపై విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బియ్యం సరఫరా విషయంలో ప్రతి జిల్లాలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలు, సాధించిన విజయాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇతర అధికారులు, జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, తక్కువ కొనుగోళ్లు ఉన్న జిల్లాల్లోని కలెక్టర్లు ఎఫ్‌సీఐకి పంపిణీ చేసిన బియ్యం లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తుల డాటా ఎంట్రీ లను ఆధార్, రేషన్ కార్డు లలోని సమాచారం ఆధారంగా నమోదు చేయడంలో జాగ్రత్త వహించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. ప్రజాపాలనలోని అభయహస్తం దారఖాస్తులన్నింటి డాటా ఎంట్రీని ఈ నెల 17 వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. ప్రజాపాలన, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, డీ.ఎస్. చౌహాన్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్దరణకు సహకరిస్తా

### ఉన్నతాధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ వెల్లడి

### సిఎం రేంవత్‌తో కోకాకోలా ప్రతినిధుల భేటీ



హైదరాబాద్,జనవరి8జనవరి 8 (సమ సమాజం): బిల్ట్ ఫ్యాక్టరీ పారిశ్రామిక యూనిట్ల పునరుద్ధరణకు అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లాలోని మంగపేట మండలం కమలాపురం పేపర్ ఫ్యాక్టరీ 2014లో కొన్ని కారణాలవల్ల మూతపడింది. దానిని పునరుద్ధరించే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పెంచడానికి, ఉపాధిని కల్పించడానికి ములుగు జిల్లాకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కమలాపురంలోని బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఐటీసీ కంపెనీకి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ప్రముఖ కూల్ డ్రింక్స్ తయారీ కంపెనీ హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ ముందు కొచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కంపెనీ ప్రతినిధుల బృందం సోమవారం భేటీ అయ్యింది. కోకా కోలా రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు రూ.3వేలకోట్లకుపైగా పెట్టుబడులు పెట్టింది. సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో గ్రీన్ ఫీల్డ్ బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణంలో ఉంది. రాష్ట్రంలో పెట్టుబడులతో పాటు సామాజిక అభివృద్ధిలో తమ కంపెనీ భాగస్వామ్యమవుతుందని, అందుకు తగిన విధంగా ప్రాజెక్టులను విస్తరిస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు. అయితే, పెట్టుబడులకు రక్షణ కల్పించడంతో పాటు పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తగినంత సహాయ సహకారాలు అందిస్తామని సీఎం కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. కంపెనీల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానం అమల్లో ఉంటుందని చెప్పారు. హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ పబ్లిక్ అ్గ÷ర్స్ చీఫ్ హిమాన్ష ప్రియదర్శనితో పాటు పలువురు కంపెనీ ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు

## ఇంద్రకరణ్ మేనల్లుడికి నోటీసులు



హైదరాబాద్, జనవరి 8 జనవరి 8 (సమ సమాజం): మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మేనల్లుడు అగ్రజ్ రెడ్డికి కేపీహెచ్‌బీ పోలీసులు 41 సీఆర్పీసీ నోటీసులు జారీ చేశారు. అగ్రజ్‌రెడ్డి మోతాదుకు మించి మద్యం సేవించినట్లు గుర్తించారు. విచారణకు సహకరించాల్సిందిగా అగ్రజ్‌రెడ్డికి పోలీసులు 41 సీఆర్పీసీ నోటీసులు జారీ చేశారు. అసలేం జరిగిందంటే.. కేపీహెచ్‌బీ కాలనీ ఫోరనీ మాల్ సర్కిల్ వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మేనల్లుడు అగ్రజ్ రెడ్డి హోండా సిటీ కారు.. ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డవారిని పోలీసులు స్థానిక ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాద సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. గచ్చిబౌలిలో ఓ పబ్లో పార్టీ చేసుకొని తిరిగి జీడిమెట్ల వైపు వెళుతుండగా అగ్రజ్‌రెడ్డి ఈ ప్రమాదానికి పాల్పడ్డాడు.

# విచ్చలవిడిగా రాష్ట్రంలో గంజాయి వాడకం



**విద్యార్థులకు అందుబాటులో రావడం దురదృష్టకరం**

**ఆరోపణలు గుప్పించిన టిడిపి నేత లోకేశ్**

అమరావతి,జనవరి 8 (సమ సమాజం): వైసీపీ హయాంలో రాష్ట్రంలో గంజాయి వాడకం విచ్చలవిడిగా పెరిగిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. సర్కారు పాపాలు.. పాఠశాల విద్యార్థుల పాలిట శాపాలుగా మారాయని అన్నారు. పాఠశాలల్లో గంజాయి, మద్యం, అసాంఘిక కార్యకలాపాలు పెరిగాయని ఆరోపించారు. విద్యార్థి దశలోనే పిల్లల బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'ప్రజలారా కలిసి రండి.. మహమ్మారిపై యుద్ధం చేద్దాం' అని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. 'వైసీపీ పాలనలో బడి, గుడిలోకి గంజాయి వచ్చేసింది. విద్యార్థులు మద్యం మత్తులో బడికొస్తున్నారు. సీఎం జగన్ ఇంటి ఎదురుగా గంజాయికి బానిసైన పిల్లాడి తల్లి ఆవేదన వ్యక్తం చేస్తే పోలీసులు బలవంతంగా నోరు మూయించారు. సీఎం ఇంటి సమీపంలో డ్రగ్స్ మత్తులో గ్యాంగ్ రేప్ జరిగితే నేటికీ నిందితున్ని పట్టుకోలేదు. సీఎం ఇంటికి దగ్గరలో మద్యం మత్తులో ఉన్మాది.. అంధురాలిని హత్యచేస్తే చర్యల్లేవు. చంద్రగిరిలో 9వ తరగతి అమ్మాయి గంజాయికి బానిసైంది. చోడవరంలో ఏడో తరగతి విద్యార్థులు స్కూలులో మద్యం తాగారు. వీడియో తీసిన వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. విచ్చలవిడి గంజాయి, డ్రగ్స్, మద్యం విషాదాలు చూసి ఆవేదనతో కట్టడి చేయాలని ప్రభుత్వాన్ని కోరాను, లేఖలు రాశాను. కనీస చర్యలు తీసుకుపోగా.. టీడీపీ కార్యాలయంపైనే దాడులు చేశారు. పిల్లలు, యువత బంగారు భవిష్యత్తు నాశనం కావడం చూసి ఆందోళనతో ప్రధానికి లేఖ రాశాను. కేంద్రానికి వినతులు పంపాను. గవర్నర్‌ని కలిసి వివరించాను. గంజాయి, మద్యం, డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాల నుంచి పిల్లల్ని కాపాడే వరకూ పోరాడుతూనే ఉంటా. దండుపాళ్యం వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఈ మహమ్మారిపై ప్రతిపక్షంగా ఉంటూనే రాజీ లేని పోరాటం చేస్తున్నాం. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చాక డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ రహిత ఏపీ కోసం మనమంతా కలిసి యుద్ధం చేద్దాం' అని పిలుపునిచ్చారు.

## కాళేశ్వరంపై బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు

**విచారణను అడ్డుకునే ప్రయత్నాలు**

**సిబిఐ విచారణ డిమాండ్ వెనక కుట్ర**

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపణ**



జగిత్యాల,జనవరి 8 (సమ సమాజం): కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరక్కుండా బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటవుతున్నాయని, ఇందులోఅధికారుల పాత్ర కూడా ఉందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిఅన్నారు. అందుకే విచారణ జరక్కుండా సిబిఐ విచారణ జరగాలని బిజెపి సన్నాయి నొక్కులు నొక్కుతోందని అన్నారు. విచారణను బిజెపి కూడా జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. ఇఎన్‌సి ముందుగా మురళీధర్ రావును తక్షణమే బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై న్యాయ విచారణను అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీలు ఏకం అవుతు న్నాయని అన్నారు. సీబీఐ విచారణ కన్నా.. న్యాయ విచారణ గొప్పదని అన్నారు. అందుకే పారదర్శకంగా విచారణ జరిపేందుకే...జ్యూడిషియల్ ఎంక్వైరీ వేస్తున్నామని జీవన్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం,యాదాద్రి, మిషన్ భగీరథలో 50వేల కోట్లకు మించి అవినీతి జరిగిందని జీవన్ రెడ్డి ఆరోపించారు. న్యాయ విచారణను కాళేశ్వరానికే పరిమితం చేయొద్దు..యాదాద్రి, మిషన్ భగీరథ, భూ కేటాయింపులపై కూడా న్యాయ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బందు, మైనారిటీ బందు ఇవ్వలేదని అందుకే ఓడగొట్టారన్నారు. కేసీఆర్ లక్ష కోట్ల అవినీతిలో కాళేశ్వరం ఒక భాగం మాత్రమేనన్నారు. తెలంగాణ పదాన్ని చెరిపేసింది.. ఉద్యమ లక్ష్యాలను నీరుగార్చిందే కేసీఆర్ అని మండిపడ్డారు జీవన్ రెడ్డి. పార్టీ పేరులో తెలంగాణను తొలగించిన కేటీఆర్, కేసీఆర్.. కాంగ్రెస్ పై విమర్శలు చేయడం హస్యాస్పదమన్నారు.

## నిజామాబాద్‌లో మనకే గెలుపు అవకాశాలు

**అసెంబ్లీ ఎన్నికల ఓట్లే ఇందుకు నిదర్శనం**


**నిజామాబాద్ పార్లమెంట్ సమీక్షలో కెటిఆర్**



హైదరాబాద్, జనవరి 8 (సమ సమాజం): 2023 అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు . తెలంగాణ భవన్‌లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం సన్నాహక సమావేశంలో మాట్లాడిన కేటీఆర్... కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి విజయం సాధించిందని విమర్శించారు. ఇప్పుడు వాటి అమలు చేయలేక సాకులు వెతుకుతోందన్నారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే బిఆర్ఎస్ పార్టీ ఓట్ల వారిగా నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో మొదటి స్థానంలో ఉందన్నారు కేటీఆర్. కాంగ్రెస్, బీజేపీ కన్నా బీఆర్ఎస్ ముందు వరుసలో ఉందని తెలిపారు. అయితే రాజకీయ పరిణామాలు చూస్తే లోక్‌శభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఫలితాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల ప్రాతినిధ్యం కోసం గట్టిగా కష్టపడాలన్నారు కేటీఆర్. రానున్న ఎన్నికల్లో కొట్లాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితికి ఎన్నికల్లో గెలుపు ఓటములు కొత్త కాదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా ఇచ్చిన హామీల సంఖ్య 6 గ్యారంటీలు కాదని 420 హామీలని విమర్శించారు కేటీఆర్. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పలు హామీలపైన మాట దాటేస్తోందని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగ భృతి ఇవ్వలేమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తప్పించు కునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అప్పులు, శ్వేత పత్రాల పేరుతో తప్పించుకునే డ్రామాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన అనే సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు కేటీఆర్. ఇప్పటికే నియోజకవర్గానికి 3,000 మందికి ఇచ్చిన గృహ లక్ష్మి లబ్దిదారుల ప్రయోజనాలను పట్టించుకోకుండా ఆ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించిందని తెలిపారు. దళిత బంధు లబ్దిదారుల ఎంపిక పూర్తైన తర్వాత దానిపైన స్పందించడం లేదని వెల్లడించారు. దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి ఇలా ఇతర సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేస్తే ఆయా లబ్దిదారులతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. పేదలు, దళితులు, బీసీల ప్రయోజనాలకు దెబ్బకొట్టేలా కుట్ర చేస్తే ఊరుకోబోమన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు ఎంతమంది రైతులకు డబ్బులు వారి ఖాతాల్లో వేశామో ప్రజలకి అధికారికంగా వివరించే వాళ్లమని తెలిపారు కేటీఆర్. కానీ రైతుబంధు డబ్బులు వేయకుండా, కాంగ్రెస్ ఇప్పుడు మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ సంక్షేమ తెలంగాణలో ప్రభుత్వ పథకానికి ప్రజలను లైన్లలో నిలబెట్టి అందించిందో కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్త పనితీరును, పరిపాలనను ఎప్పటికప్పుడు ఎండగట్టేలా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. ఎన్నికల్లో పార్టీ పని తీరుపరంగా కూడా కొన్ని మార్పు చేర్పులు అవసరం అన్నారు తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఢిల్లీలో గులాబీ జెండా ప్రాతినిధ్యం ఉండా ల్సిందేనన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది గతంలో ఆయన ఇప్పుడైనా భవిష్యత్తులో అయినా భారత రాష్ట్ర సమితి మాత్రమే అన్నారు.

# కరోనకు ముందు జాగ్రత్తే మందు

**హెచ్చరిస్తున్న వైద్యాధికారులు**



న్యూఢిల్లీ,జనవరి 8 (సమ సమాజం): కరోనా విషయంలో శాస్త్రవేత్తల వివరాలు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయి. జెఎన్-1పెద్దగా ప్రమాదకారి కాదని శాస్త్రవేత్తలు అంటున్నా అది విస్తరిస్తూనే ఉంది. ఈ క్రమంలో ఏది నిజమన్నది ఇప్పుడు ప్రజల్లో మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొత్త వేరియంట్ తీవ్రత పెరిగింది. దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు కరోనా కేసులు కూడా గతంలో ఎప్పుడూ లేనంతగా పెరుగుతున్నాయి. వందల్లో కేసుల నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వేరియంట్ కారణంగా లక్షణాలు స్వల్పంగా ఉన్నప్పటికీ వైరస్‌ను లైట్ తీసుకోవద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు. కొవిడ్ కొత్త వేరియంట్ ఒక్కో దేశంలో ఒక్కోలా ఉండొచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ గతంలోనే హెచ్చరించింది. వేరియంట్ బయటపడినా మరణాల రేటు తక్కువగానే ఉంటుదని తెలిపారు. అయితే అన్నిచోట్ల ఇదే తరహాలో ఉంటుందని భావించలేమని వెల్లడించారు. గతంలో ఎన్నడూలేనంతగా సాంక్రమిక శక్తి కనిపిస్తోందని పేర్కొన్నారు. కేరళలో కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని.. హాస్పిటల్స్‌లో చేరే పరిస్థితులు కూడా ఎక్కువగానే ఉన్నట్టు ఆయన పేర్కొంటున్నారు. పాత వేరియంట్లు తీవ్రమైన న్యూమోనియాకు దారితీసి ఊపిరితిత్తుల పనితీరుపై ప్రభావం చూపగా.. కొత్త వేయింట్ జెఎన్ -1 శ్వాస వ్యవస్థ పైభాగంలో ప్రభావం చూపుతున్నట్లు అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని చెప్పారు. వ్యాక్సిన్ తీసుకున్నా.. నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. వాస్తవానికి కరోనా బారిన పడినప్పటికీ తీవ్ర అనారోగ్యానికి గురికాకుండా రక్షణ కల్పించేందుకే వ్యాక్సిన్‌లను రూపొందించారని అన్నారు. వ్యాక్సిన్ తీసుకున్నవారు కూడా కరోనా బారినపడటానికి గల కారణాలను వివరించారు. వ్యాక్సిన్ తీసుకున్నాం గనుక కరోనా సోకే అవకాశం లేదనే అపోహతో చాలా మంది కరోనా నిబంధనలు పాటించడం లేదు. కరోనా బారిన పడినప్పటికీ స్వల్ప లక్షణాలే ఉండటంతో వ్యాక్సిన్‌లు తమ పనిని సమర్థవంతంగా నిర్వహిస్తు న్నాయని గుర్తించారు. బూస్టర్ డోసు తీసుకున్నవారికి ఇంకా మెరుగైన రక్షణ లభిస్తుందని వివరించారు. ముఖ్యంగా నగరాల్లో కొవిడ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని.. వస్తున్న కేసుల్లో అత్యధికం ఇవేనని.. కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అలాగని భయాందోళనలకు గురికావాల్సిన పని లేదని.. ప్రజలంతా అప్రమత్తంగా, సన్నద్ధంగా ఉండాలని సూచించింది. ముప్పును సమర్థంగా ఎదుర్కోగలమని ధీమా వ్యక్తం చేసింది. కరోనా మహమ్మారి వ్యాపించినప్పటి నుంచి తక్కువ కేసులు నమోదు కావడం ఇదే మొదటిసారి. మొత్తంగా ఇప్పుడు జెఎన్-1పై రకరకాల వాదనలు వస్తున్న తరుణంలో కేసుల సంఖ్య పెరుగుతోంది. అలాగే కరోనా కేసులు కూడా పెరుగుతున్నాయి. పండగల వేళ ప్రజలు మరింత అప్రమ త్తంగా ఉండకపోతే మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం లేకపోలేదు. అజాగ్రత్తలే కొంప ముంచుతాయి.

## ట్రాలీ ఆటోను ఢీకొన్న బస్: దంపతుల మృతి




కొల్లాపూర్,జనవరి 8 (సమ సమాజం): నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ట్రాలీ ఆటోను ఆర్టీసీ బస్ ఢీ కొట్టడంతో దంపతులు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటన పెద్దకొత్తపల్లి మండలం వాయిలబావి గ్రామ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు..ట్రాలీ ఆటోలో పాత ఇనుప సామాను తీసుకెళు ండగా ఆర్టీసీ బస్ ఆటోను ఢీ కొట్టడంతో స్పాట్‌లోనే భార్యా భర్తలు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిల్కిస్ బానో కేసులో సుప్రీం తీర్పు

**బాధితురాలికి న్యాయం దక్కిందన్న రాహుల్**



న్యూఢిల్లీ, జనవరి 8 (సమ సమాజం): బిల్కిస్ బానో కేసులో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సోమవారం ఇచ్చిన సంచలన తీర్పుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఎట్టకేలకు ఇన్నాళ్ల తర్వాత ఆమెకు న్యాయం దక్కిందని హర్షం చేసిన ఆయన.. ఇదే సమయంలో బీజేపీ ప్రభుత్వంపై కూడా ధ్వజమెత్తారు. బిల్కిస్ బానో చేసిన అలుపెరుగని పోరాటం.. అహంకార బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయ విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రయోజనాల కోసం న్యాయాన్ని చంపేసే ధోరణి ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో ప్రమాదకరం. ఈరోజు సుప్రీంకోర్టు తీర్పుతో.. నేరస్థుల్ని ఎవరు పోషిస్తున్నారో మరోసారి తేలిపోయింది. బిల్కిస్ బానో అలుపెరగని పోరాటం.. అహంకార బీజేపీ ప్రభుత్వంపై న్యాయ విజయానికి ప్రతీక అని ఎక్స్ వేదికగా రాహుల్ చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక గాంధీ వాద్రా కూడా సుప్రీంకోర్టు నిర్ణయంపై స్పందించారు. ఇది న్యాయ విజయమని ఆమె పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు.. బీజేపీ మహిళా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేసింది. దీని తర్వాత న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుంది. తన పోరాటాన్ని ధైర్యంగా కొనసాగించినందుకు బిల్కిస్ బానోకి అభినందనలు' అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతించారు. భవిష్యత్తులో రేపిస్టులందరికీ ఈ తీర్పున ఒక ఉదాహరణగా పని చేస్తుందని తాను ఆశిస్తున్నానని అన్నారు. మహిళా సాధికారత విషయంలో బీజేపీ చేస్తున్న వాదనలన్నీ బూటకమని ఇది నిరూపిస్తుందన్నారు. గుజరాత్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు బిల్కిస్ బానో నేరస్థులను విడుదల చేయడంలో సహాయపడ్డాయని.. ఆమె కుటుంబానికి వీళ్లు క్షమాపణ చెప్పాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఇదిలావుండగా.. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై అత్యాచార ఘటన జరిగింది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేసి, ఆ సమయంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. దోషులు 15ఏళ్లు కారాగారంలో గడిపారు. అనంతరం.. దోషుల్లో ఒకరు తనని విడుదల చేయాలని కోరుతూ సుప్రీంకోర్టుని ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి.. ఈ కేసులో దోషులకు రెమిషన్ మంజూరు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈ క్రమంలోనే గుజరాత్ కోర్టు రెమిషన్ మంజూరు చేయడంతో.. దోషులంతా 2022 ఆగస్టు 15న విడుదలయ్యారు. అయితే.. దోషుల్ని ఇలా జైలు నుంచి ముందుగానే విడుదల చేయడంపై సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం.. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొట్టివేసింది. ఈ కేసు విచారణ మహారాష్ట్రలో జరిగినందున.. దోషులకు రెమిషన్ మంజూరు చేసే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. ఆ 11 మంది రెండు వారాల్లోగా జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

# బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో కీలక పక్రియ పూర్తి

**భూసేకరణ పూర్తి చేసినట్లు కేంద్రమంత్రి వెల్లడి**

న్యూఢిల్లీ, జనవరి 8 (సమ సమాజం): ముంబయి- అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో కీలక పక్రియ పూర్తయింది. ఈ ప్రాజెక్టు జాప్యానికి ప్రధాన కారణమైన భూసేకరణ పూర్తయింది. గుజరాత్, మహారాష్ట్ర, దాద్రా నగర్ హవేలీలలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి 100శాతం భూసేకరణ పూర్తయినట్లు నేషనల్ హైస్పీడ్ రైలు కార్పొరేషన్ లిమిటెడ్ సోమవారం ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్' ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు అవసరమైన 1,389.49 హెక్టార్ల భూమిని సేకరించినట్లు తెలిపారు. మొత్తం భూమిలో గుజరాత్‌లో 951.14 హెక్టార్లు; దాద్రానగర్ హవేలీలో 7.90 హెక్టార్లు; మహారాష్ట్రలో 430.45 హెక్టార్లు చొప్పున సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సేకరించిన భూమికి సంబంధించిన గణాంకాలతో ఉన్న ఓ చార్ట్‌ను ఆయన షేర్ చేశారు. వాస్తవానికి ఈ రైలు ప్రాజెక్టు 2022 నాటికే పూర్తికావాల్సి ఉన్నప్పటికీ భూసేకరణలో ఎదురైన ఆటంకాలతో ఆలస్యమైంది. మరోవైపు, దేశంలో తొలి బు÷-లలెట్ రైలు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మహారాష్ట్రలోని బాంద్రా -కుర్లా కాంప్లెక్స్, శిల్‌ఫాటా మధ్య 21 కిలోమీటర్ల పొడవైన సొరంగంలో భాగంగా ఉన్న 7 కిలోమీటర్ల సముద్రగర్భ రైలు సొరంగం కోసం పనులు ప్రారంభమయ్యాయి. ముంబయి హెచ్ఎస్ఆర్ స్టేషన్ నిర్మాణ పనులు సైతం మొదలైనట్లు ఔఊ÷ాఖీఅఒ ఓ ప్రకటనలో తెలిపింది. గుజరాత్‌లోని వాపి, బిలిమోరా, సూరత్, భరూచ్, ఆనంద్, వడోదర, అహ్మదాబాద్, సబర్మతి స్టేషన్ల నిర్మాణం వేర్వేరు దశల్లో ఉన్నట్లు పేర్కొంది. సూరత్, బిలిమోరా స్టేషన్ల మధ్య ఈ బు÷-లలెట్ రైలు తొలి దశను 2026 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రూ.1.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ రైలు కారిడార్ పొడవు 508.17 కి.మీలు. ఈ రైలు సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక అహ్మదాబాద్ నుంచి ముంబయికి కేవలం 2.58 గంటల్లో చేరుకోవచ్చు.

## నల్లగొండ మున్సిపాలిటీ హస్తగతం

**అవిశ్వాసంలో ఓడిన చైర్మన్ సైదిరెడ్డి**



నల్లగొండ,జనవరి 8 (సమ సమాజం): నల్లగొండ మున్సిపాలిటీని హస్తం పార్టీ చేజిక్కించుకున్నది.మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది. జిల్లా కలెక్టర్ సమక్షంలో నిర్వహించిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు అనుకూలంగా 41 ఓట్లు, బీఆర్‌కు 5 ఓట్లు వచ్చాయి. ఒకరు తటస్థంగా ఉండగా, మిగిలిన సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. నల్లగొండ మున్సిపాలిటీలో మొత్తం 48 కౌన్సిలర్లు ఉన్నారు. వారిలో బీఆర్ఎస్ 20 మంది సభ్యులు ఉండగా, కాంగ్రెస్ 20, బీజేపీ 6, ఎంఐఎం ఒకటి, స్వతంత్రులు ఒకరు చొప్పున కౌన్సిలర్లు ఉన్నారు. అయితే శాసనసభ ఎన్నికలు సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన 9 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల తరువాత మరో ఆరుగురితోపాటు స్వతంత్రులు కలిపి మొత్తం ఏడుగురు కాంగ్రెస్‌లో చేరారు. దాంతో మున్సిపాలిటిలో కాంగ్రెస్ బలం 34కు చేరింది. వీరంతా కలిసి చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటించారు. కాగా, అవిశ్వాసం తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు 41 ఓట్లు వచ్చాయి. ఎక్స్ అఫీషియో ఓటు వినియోగించకుండానే అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అయితే బీఆర్ఎస్ విప్ జారీచేసిన నేపథ్యంలో ఆ పార్టీ నుంచి గెలిచిన 15 మంది కౌన్సిలర్లకు పదవీ గండం ఏర్పడనుంది.

# అప్పుల పేరుతో కాంగ్రెస్ కాలయాపన



(మొదటి పేజి తరువాయి) చేయొద్దు. ప్లాన్ వివరించి ప్రజలకు భరోసా ఇవ్వాలి. అప్పు తీర్చేందుకు ప్లాన్ చెబితే పెట్టుబడులు వస్తాయి. డ్రగ్స్ కేసు తిరగదోడాలి.. ఎంత పెద్దవాళ్లు ఉన్నా బయటకు లాగాలి. కేసీఆర్ డ్రగ్స్ కేసు విషయం మాట్లాడినప్పుడు రాష్ట్రం అంతా ఊడికిపోయింది. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి. ఈ కేసులు మూసివేసింది ఎవరో బయటపెట్టాలి. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసు నీరు గార్చింది ఎవరు..? 317జీవో సవరిస్తారా లేదా చెప్పాలని బండి సంజయ్ పేర్కొన్నారు. గ్యాంగ్‌స్టర్ నయీముద్దీన్ ఎన్‌కౌంటర్ తర్వాత భారీగా డబ్బు బయటపడిందని అన్నారు. నయీం అక్రమంగా సంపాదించిన ఆస్తులు ఎటు పోయాయి. ఈ కేసును తవ్వితే చాలా పార్టీల్లోని నేతల బండారం బయట పడుతుందన్నారు. నయీం కేసు ఆస్థులు బయటకు వస్తే రెండు మూడు జిల్లాలు బాగుపడతాయి. కాంగ్రెస్ కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయించాలని కోరారు. సీబీఐకి ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏంటని అన్నారు. సీబీఐ విచారణ చేయించమని కిషన్‌రెడ్డి మాట్లాడితే గుంటనక్కల తరహాలో దాడి చేశారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే.. సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే తెలంగాణ నుంచి అత్యధిక బీజేపీ ఎంపీలను గెలిపించాలి. మోదీని అడిగి మేము అధిక నిధులు తెప్పించుకునే అవకాశం ఉంటుంది. ఇవి ఢిల్లీ ఎన్నికలు... ఈ ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి. మాజీమంత్రి ఈటల రాజేందర్ పార్టీని నమ్మి బీజేపీలో కొనసాగుతున్నారు. ఎంతోమంది వెళ్లిపోయారు... కానీ ఈటల ఇక్కడే ఉన్నారని బండి సంజయ్ తెలిపారు. బీఆర్ఎస్ బీజేపీ ఒక్కటే ఎలా అవుతుందో చెప్పాలి. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు కలిసి ఆడుతున్న నాటకం ఇది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు పది సీట్లు తగ్గితే వారు సహకరించు కునే వారు. పార్టీలోకి స్వలాభం కోసం వచ్చే వారిని స్వాగతించం. పార్టీ కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉండే వారికి సహకరిస్తాం. బీఆర్ఎస్‌కు ఓటేయడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. కేటీఆర్ అహంకారంతోనే బీఆర్ఎస్ ఓడిపోయింది. పార్టీ పేరులో తెలంగాణ పేరు తొలగించిన మూర్ఖులు వీరు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ నా ... జాతీయ పార్టీనా స్పష్టం చేయలేదు. తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ ఏనాడూ పార్లమెంట్‌లో మాట్లాడలేదు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో ఓటేసినట్టే.బీఆర్ఎస్ పార్టీ నుంచి చాలా మంది టచ్‌లో ఉన్నారు. ఈ ఎన్నికలు మోదీ ఎన్నికలనీ ఎవరిని అడిగినా చెబుతారని బండి సంజయ్ పేర్కొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలపై కసరత్తు

**భేటీ అయిన బిజెపి అగ్రనేత పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం**



హైదరాబాద్, జనవరి 8 (సమ సమాజం): అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది స్థానాల్లో అనూహ్య విజయం సాధించిన బీజేపీ పార్లమెంటు ఎన్నికలకు సమాయత్తం అవుతున్నది. ఇన్నాళ్లు పట్టణాలు, నగరాలకే పరిమితమైన పార్టీ మరింత పుంజుకోవాలని చూస్తున్నది. ప్రస్తుతం ఉన్న స్థానాలతోపాటు మరిన్ని ఎంపీ సీట్లలో గెలుపొందా లని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందులో భాగంగా లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించింది. 8 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీకి పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. బీజేపీ కార్యాలయంలో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ప్రారంభమైంది. బన్సల్, తరుణ్ చుగ్, బండి సంజయ్, డీకే అరుణ, లక్ష్మణ్, ఈటల, ధర్మపురి అర్వింద్, చాడా సురేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికలకు అభ్యర్థులు, అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించినట్టు సమాచారం. మెజారిటీ సీట్లు గెలుపే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎంపికపై కూడా కోర్ కమిటీ చర్చిస్తోంది. ముఖ్యంగా నేతల మధ్య గ్యాప్‌పై బీజేపీ జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సమన్వయం చేసే బాధ్యతను కిషన్ రెడ్డికి బీజేపీ అగ్రనేత అమిత్ షా అప్పగించినట్టు తెలుస్తోంది. 35 శాతం ఓట్ షేర్‌తో పాటు.. పది పార్లమెంటు స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. సంస్థాగతంగా పార్టీలో మార్పులు చేర్పులపై నేతలు చర్చించనున్నారు. ఈ క్రమంలో పార్లమెంట్ సెగ్మెంట్లకు ఇన్‌ఛార్జీలను నియమించారు. ఆదిలాబాద్- పాయల్ శంకర్, పెద్దపల్లి-రామారావు, నిజామాబాద్- ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, జహీరాబాద్- వెంకటరమణా రెడ్డి, మెదక్- హరీష్‌బాబు, కరీంనగర్-ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, మల్కాజ్‌గిరి- రాకేష్ రెడ్డి, సికింద్రాబాద్-లక్ష్మణ్,హైదరాబాద్ - రాజాసింగ్, చేవెళ్ల- వెంకట్‌నారాయణ రెడ్డి,మహబూబ్‌నగర్- రామచంద్రరావు, నాగర్‌కర్నూల్- మాగం రంగారెడ్డి, నల్గొండ- చింతల రాంచంద్రారెడ్డి, భువనగిరి- ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, వరంగల్- మర్రి శశిధర్ రెడ్డి, మహబూబ్‌నగర్- గరికపాటి రామ్మోహన్‌రావు ఖమ్మం- పొంగులేటి సుధాకర్‌రెడ్డిలు నియామకం అయ్యారు.

# విడివిడిగా ఎమ్మెల్సీ ఎన్నికలు



(మొదటి పేజి తరువాయి) హైదరాబాద్, జనవరి 8 (సమ సమాజం): ఎమ్మెల్సీ సీట్లతో పాటు, నామినేటెట్ పోస్టుల కోసం అధికార కాంగ్రెస్‌లో ఆశావహుల సంఖ్య పెరుగుతోంది. త్వరలోనే పోస్టులు భర్తీ చేస్తామంటూ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో పలువురు నేతలు గాంధీభవన్‌కు క్యూ కడుతున్నారు. తమ పేర్లను రికమండ్ చేయాలంటే ఒత్తిడి చేస్తున్నారు. ఇకపోతే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లూ అధికార కాంగ్రెస్‌కే దక్కనున్న నేపథ్యంలో వాటిని ఎవరికి కేటాయిస్తారన్నది ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. మరో రెండు గవర్నర్ కోటాలో భర్తీచేసే అవకాశం ఉంది. ఈ రెండు సీట్లను ప్రొఫెసర్ కోదండరామ్, కవి అందశ్రీతో భర్తీ చేస్తారని తెలుస్తోంది. ఇకపోతే సామాజిక, ఇతర సమీకరణాల ఆధారంగా నాయకులు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రెండు స్థానాలకు ఒకే ఎన్నిక జరిపితే శాసనసభలో సభ్యుల బలం ఆధారంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెరో ఎమ్మెల్సీ స్థానం దక్కేది. కానీ రెండు సీట్లకు వేర్వేరుగా నోటిఫికేషన్లు ఇవ్వాలని ఇసి నిర్ణయించడంతో ఇప్పుడు రెండూ కాంగ్రెస్ ఖాతాలో పడనున్నాయి. ఈ నెల 29న ఉప ఎన్నిక నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ చేసింది. ఇద్దరు ఎమ్మెల్సీల పదవీకాలం ఒకేసారి (2027 నవంబరు 30న) ముగియనున్నా.. వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించాలని ఈసీ పేర్కొంది. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా విడివిడిగానే ఎన్నికలు నిర్వహించాలని వికాస్‌రాజ్ స్పష్టం చేశారు. దీంతో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 11న వేర్వేరు నోటిఫికేషన్ల విడుదలకు అసెంబ్లీ కార్యాలయం ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికలు వేర్వేరుగా జరుగుతుండడంతో రెండు సీట్లూ 64 మంది ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్‌కు దక్కనున్నాయి. 11న నోటిఫికేషన్లు విడుదల కానుండగా పోటీకి దూరంగా ఉండాలని బిఆర్ఎస్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఉన్న రెండు ఎమ్మెల్సీ సీట్ల కోసం కాంగ్రెస్‌లో ఆశావహులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ముస్లింల నుంచి ఎమ్మెల్యేగా ఎవరూ గెలవకపోవడంతో.. ఒక్క ఎమ్మెల్సీ సీటును ఆ వర్గానికి ఇస్తారని అంతా భావించారు. ఇప్పుడు అదనంగా దక్కనున్న స్థానానికి పోటీ పెరిగింది. ముస్లిం కోటాలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజహరుద్దీన్, నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ఫిరోజ్ ఖాన్ ప్రయత్నాలు సాగిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ముగ్గురూ ఓడిపోవడం, లోక్‌సభ ఎన్నికల అభ్యర్థిత్వానికి పేర్లు పరిశీలనలో ఉండడం, ఇతర కారణాల రీత్యా అధిష్ఠానం వారి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే, వక్ఫ్‌బోర్డు మాజీ ఛైర్మన్ ఖుస్రూపాషా, వరంగల్ జిల్లా నేత జాఫర్ జావేద్ తదితరుల పేర్లూ పరిశీలనలో ఉన్నాయి. గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు సీట్లలో సామాజిక రంగంలో టీజేఎస్ అధినేత కోదండరాం పేరు ఖరారైంది. రెండో సీటుకు ప్రజా కవి అందెశ్రీ పేరు వినిపిస్తోంది. ఈయననే ఖరారు చేస్తే.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ రెండు సీట్లలో ఒకటి కచ్చితంగా ముస్లింలకు కేటాయించాల్సి వస్తుంది. అలగే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షుడు హర్కార వేణుగోపాల్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, సినీ నిర్మాత బండ్ల గణేశ్ తదితరుల పేర్లను పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు కాకముందు నుంచీ రేవంత్‌కు మద్దతుదారుగా ఉన్న హర్కార వేణుగోపాల్ పేరూ గట్టిగానే వినిపిస్తోంది. అద్దంకి దయాకర్‌ను వరంగల్ నుంచి లోక్‌సభ బరిలో దించాలని అధిష్ఠానం ఆలోచిస్తోంది. మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి కూడా ఎమ్మెల్సీ సీటును ఆశిస్తున్నా.. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా తీసుకుని ఆయన సేవలను ప్రభుత్వంలో వినియోగించుకోవాలని సీఎం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు



(మొదటి పేజి తరువాయి) న్యూఢిల్లీ, జనవరి 8 (సమ సమాజం): గుజరాత్ కు చెందిన బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసుల్లో దోషులైన 11 మందిని జైలు నుంచి ముందుగానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం.. గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సస్పెండ్ చేసింది. ప్రభుత్వానికి క్షమాభిక్ష ఇచ్చే అధికారం లేదని స్పష్టం చేసింది. ఆ 11 మందిని 2 వారాల్లోగా జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ అనంతరం ఈ తీర్పు ఇచ్చింది. ఈ కేసు విచారణ మహారాష్ట్రలో జరిగినందున.. దోషులకు రెమిషన్ మంజూరు చేసే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని తెలిపింది. అలాగే, ఈ కేసులో రెమిషన్ కోరుతూ దోషి చేసిన విజ్ఞప్తిని పరిశీలించాలంటూ 2022 మార్చిలో సుప్రీంకోర్టు మరో బెంచ్ ఇచ్చిన ఆదేశాలపైనా తాజా ధర్మాసనం స్పందించింది. వాస్తవాలను దాచి, మోసపూరిత మార్గాల ద్వారా దోషి ఆ ఆదేశాలు పొందలేదని పేర్కొంది. గుజరాత్ అల్లర్ల సందర్భంగా 2002 సమయంలో బిల్కిస్ బానోపై అత్యాచారం చేసి, ఆమె కుటుంబసభ్యులను హతమార్చిన ఘటనలో.. 11 మంది దోషుల ముందస్తు విడుదలను సవాలు చేస్తూ గుజరాత్ ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, సామాజిక సంఘాలు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరస్తులను హీరోలుగా చూడడం, వారిని సాదరంగా స్వాగతించడం వంటివి జనాల్లో తీవ్ర అంసతృప్తికి కారణమయ్యాయి. దోషుల విడుదల గురించి తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని బిల్కిస్ బానో వాపోయారు. ఎలాగైనా న్యాయం చేయాలని సుప్రీంకోర్టు తలుపు తట్టారు. సుప్రీంకోర్టులో బిల్కిస్ బానో దాఖలు చేసిన పిటిషన్‌తో సహా 11 రోజుల విచారణ తర్వాత జస్టిస్ బీవీ. నాగరత్న, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం అక్టోబర్‌లో తన తీర్పును రిజర్వ్ చేసింది. రిమిషన్‌కు సంబంధించిన ఒరిజినల్ రికార్డులను సమర్పించాలని కేంద్రాన్ని, గుజరాత్ ప్రభుత్వాన్ని కోరింది. 1992 నాటి చట్టం ఆధారంగా గుజరాత్ ప్రభుత్వం దోషులను విడుదల చేసింది. ఇప్పటికే 14 ఏళ్ల జైలు శిక్ష అనుభవించి, సత్ప్రవర్తన ప్రదర్శించారని అందుకే వారిని రిలీజ్ చేస్తున్నట్లు ప్రత్యేక ప్యానెల్ తమ నిర్ణయాన్ని సమర్థించుకుంది. ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ.. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన మహువా మోయిత్రా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ, జర్నలిస్ట్ రేవతి లాల్, లక్నో యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ రూప్ రేఖా వర్మలు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన ధర్మాసనం.. ' దోషుల మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చారు. అటువంటి పరిస్థితిలో 14 సంవత్సరాలు శిక్ష అనుభవించిన తర్వాత వారిని ఎలా విడుదల చేశారు.? ఇతర ఖైదీలను ఎందుకు విడుదల చేయలేదు.?' అని ప్రశ్నించింది. సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం తర్వాత చెలరేగిన మతపరమైన అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో.. సామూహిక అత్యాచారానికి గురయ్యారు. అప్పుడు ఆమె వయస్సు 21 సంవత్సరాలు. అంతే కాకుండా ఆమె గర్భిణీ కూడా. అల్లర్లలో హత్యకు గురైన ఏడుగురు కుటుంబ సభ్యులలో ఆమె మూడేళ్ల కుమార్తె కూడా ఉండటం ఆమెను తీవ్ర విషాదంలోకి నెట్టేసింది.

## కాంగ్రెస్ పాలనలో అబద్దాల ప్రచారం



(మొదటి పేజి తరువాయి) నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు. మా కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ నేత తీన్మార్ మల్లన్న అసత్య ప్రచారం చేస్తున్నారు. విద్యుత్ శాఖలో నా భార్యకు అక్రమంగా ఉద్యోగం ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా భార్య నీలిమా ఏపీఎస్ఈబీ బోర్డ్ పరీక్షల్లో టాప్ మార్కులతో 1992లో ఏఈ ఉద్యోగం సంపాదించింది.. అప్పట్లో ఏ ప్రభుత్వం ఉంది.. 35ఏళ్ల క్రితమే నా భార్య ఉద్యోగం సంపాదించింది. ఆ తర్వాత 2020 నవంబర్ 19వ తేదీన వీఆర్ఎస్ తీసుకుంది. ప్రస్తుతం అనురాగ్ విద్యాసంస్థలకు సీఈఓగా పని చేస్తున్నారు. తీన్మార్ మల్లన్నపై పరువు నష్టం దావా వేస్తా. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మళ్లీ మా మీద కుటుంబ సభ్యులను తులనాడుతున్నారు. మల్లన్నపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది. నా భార్య ఉద్యోగం పై ఏ విచారణ అయినా చేసుకోండి. మా యూనివర్సిటీకి ఇంటెలిజెన్స్ అధికారులు వచ్చి బెదిరిస్తున్నారు. ప్రజలు తరిమికొట్టక ముందే చీడ పురుగు మీద చర్యలు తీసుకోండి. లేదంటే మాకు క్షమాపణ చెప్పాలి' అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## అయోధ్యలో వివాదాస్పద కట్టడం కూల్చివేత



(మొదటి పేజి తరువాయి) కార్డు అందజేస్తోంది. అయోధ్య రామజన్మభూమిలో మరో రెండు వారాల్లో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట జరగనుంది. దేశంలోనే గాక విదేశాల్లో ఉన్న ప్రముఖులకు శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ ఆహ్వానిస్తోంది. ఒక్కొక్కరికి స్వయంగా ఇన్విటేషన్ కార్డు అందజేస్తోంది. తీర్థ్ క్షేత్ర ట్రస్ట్‌తోపాటు ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ ప్రతినిధులు కూడా ఆహ్వాన ప్రక్రియలో పాల్గొంటున్నారు. రామాలయ నిర్మాణం కోసం వివాదాస్పద కట్టడం కూల్చివేసే క్రమంలో చనిపోయిన 50 మంది కర సేవకుల కుటుంబాలను ఆహ్వానించారు. ఆహ్వానాలు అందుకున్న వారిలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీకి ఆహ్వాన పత్రిక అందజేశారు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లి , బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ముఖేశ్ అంబానీ, గౌతమ్ అదానీలకు ఆహ్వాన పత్రికను స్వయంగా అందజేశారు. ప్రతీ ఒక్కరికి తమ ప్రతినిధులు పత్రిక ఇస్తున్నారని.. పోస్టల్, కొరియర్ ద్వారా పంపడం లేదని ట్రస్ట్ సభ్యులు స్పష్టంచేశారు. కళా రంగంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ ఆహ్వాన పత్రిక అందజేస్తున్నామని పేర్కొన్నారు. దేశంలోనే కాకుండా విదేశాల్లో ఉన్న 50 మంది అతిథుల ను కూడా ఇన్వైట్ చేశామని చెబుతున్నారు. విదేశాల్లో ఉన్న తమ ప్రతినిధులకు కార్డ్స్ పంపించామని.. వారు అక్కడ గెస్టులను కలిసి ఆహ్వానించారని ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్బాల్ అన్సారీకి ఇదివరకే పత్రికను అందజేశారు. రామాయణం టీవీ సీరియల్‌లో రాముడు, సీతాదేవిగా నటించిన నటినటులు అరుణ్ గోవిల్, దీపిక చీకిలియాలాకు కూడా ఆహ్వాక పత్రిక అందజేశారు. దేశంలో ఉన్న కొందరు న్యాయమూర్తులు, శాస్త్రవేత్తలు, రచయితలకు ఇన్వైట్ చేశామని పేర్కొన్నారు. హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ముద్రించిన ఆహ్వాన పత్రిక బుక్ లెట్ మాదిరిగా ఉంది. తెరవగానే రామ మందిరం, రాముడి ఫొటో ఉంది. మిగతా ప్రతుల్లో రామాలయ నిర్మాణం కోసం పాటుపడ్డ వారి జీవిత చరిత్ర రాసి ఉంది.

## దేశంలో బిజెపికి అనుకూల వాతావరణం

(మొదటి పేజి తరువాయి) నరేంద్రమోదీకి పోటీ లేదని.. మూడోసారి మోదీ ప్రభుత్వం రావడం ఖాయమని చెప్పారు. దేశ ప్రజలంతా మోదీ మరోసారి రావాలని కోరుకుంటున్నా రన్నారు. మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. గత పదేళ్లలో అభివృద్ధి, సంక్షేమం మౌలిక వసతులు కల్పన అద్భుతంగా జరిగిందన్నారు. మోదీ నూతన భారతాన్ని నిర్మించారని.. దీంతో ప్రపంచంలో దేశ ఖ్యాతి పెరిగిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధాని మోదీ దేశంలో ఉగ్రవాదాన్ని కట్టడి చేశారని తెలిపారు. పేదలకు ఉచిత బియ్యం అందిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వాని దేనని చెప్పారు. కరోనాను కట్టడి చేసే వ్యాక్సిన్‌ను మోదీ ప్రపంచానికి అందించారన్నారు. పొదుపు సంఘాలకు 20 లక్షల రుణాలు అందించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని చెప్పారు. ప్రాంతీయ, కుటుంబ అవినీతి పార్టీలు ఫ్రంట్ పెట్టి పగటి కలలుకంటున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కాదు.. అవినీతి లేని స్థిరమైన మోదీ ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారని.. మరోసారి దేశంలో బీజేపీ ప్రభుత్వమే వస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆరుగ్యారెంటీల అమలుకు కేబినేట్ సబ్‌కమిటీ



(మొదటి పేజి తరువాయి) వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం 30వేల మంది ఆపరేటర్లతో డేటా ఎంట్రీ వేగంగా జరుగుతోందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కమిటీ ఛైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవహరించనున్నట్లు చెప్పారు. కమిటీ సభ్యులుగా తాను, మంత్రి శ్రీధర్‌బాబు ఉంటామని వివరించారు. నిజమైన లబ్ధిదారులకు అభయహస్తం పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చాం.. చేసి తీరుతామన్నారు. ఆరు పథకాల అమలుకు సబ్ కమిటీని ప్రకటించామని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సబ్ కమిటీ ఛైర్మన్ గా ఉంటారని చెప్పారు. ఆరు పథకాలు ప్రజలకు అందించే బాధ్యత సబ్ కమిటీదేనన్నారు. జనవరి 25 వరకు డేటా ఎంట్రీ జరుగుతుందన్నారు. నిజమైన అర్హులను గుర్తించాలనే తమ లక్ష్యమన్నారు. ప్రతిపక్షాలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయని.. కారుకూతలు కూస్తే సహించేది లేదన్నారు. ప్రతిపక్షాలవి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి..అసత్య ప్రచారాలను కాంగ్రెస్ సహించబోదన్నారు. ప్రజలకు ఆరు గ్యారంటీలను చేరువ చేయడం, అర్హులకు పథకాలు అందించడం కోసం ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు ఐదు గ్యారంటీల కోసం దాదాపు కోటి 25 లక్షలకు పైగా మంది అప్లై చేసుకున్నారు. ప్రభుత్వం ఈ దరఖాస్తులను జనవరి 17 వరకు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయనుంది.

# గత ప్రభుత్వ హయాంలో సర్వనాశనం



(మొదటి పేజి తరువాయి) తొర్రూరు మండలం గుర్తూరులో అనుమాండ్ల ఝాన్సీ- రాజేందర్ రెడ్డి స్కిల్‌డెవలప్‌మెంట్ భవనాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అనుమాండ్ల ఝాన్సీ - రాజేందర్ దంపతులు సొంత డబ్బులతో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అధికారం అడ్డం పెట్టుకుని ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తిలో అరాచకాలు చేశార ని ఆరోపించారు. ఇప్పుడు ఎవరూ ఎవరికీ భయపడొద్దని.. మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చినప్పుడే ఆ పార్టీ పని అయిపోయిందన్నారు. కేసీఆర్ రిటైర్డ్ అవుతాడుకుంటే కాలు జారి కిందపడ్డారన్నారు. కేసీఆర్ తిన్న లక్ష కోట్ల డబ్బును కక్కిస్తామన్నారు. ఎర్రబెల్లి దయాకరరావు ఐదు వందల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎర్రబెల్లి దయాకరరావు తరను ఓడించేందుకు మునుగోడులో ప్రచారం చేశారని.. అందుకే కావాలనే ఇవాళ పాలకుర్తిలో అడుగుపెట్టానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## మహిళల ఉచిత బస్ ప్రయాణంలో ఇబ్బందులు



(మొదటి పేజి తరువాయి) అనుమతిస్తామని ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. నకలు లేదా జిరాక్స్ కాపీలు కాకుండా ఒరిజినల్ గుర్తింపు పత్రాలు చూపించాలని సజ్జనార్ ఆదేశించారు. ఒరిజినల్ గుర్తింపు కార్డులను చూపించాలని పదేపదే చెబుతున్నప్పటికీ కొంతమంది తమ స్మార్ట్ ఫోన్‌ల ఫొటోకాపీలు, కలర్ జిరాక్స్‌లను చూపిస్తున్నారని యాజమాన్యం దృష్టికి వచ్చిందన్నారు. దీనివల్ల సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణ సమయం కూడా పెరుగుతోందని ఎక్స్‌లో రాసుకొచ్చారు. మహాలక్ష్మి పథకం కింద బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని తెలంగాణ మహిళలకు వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల మహిళలు మాత్రం డబ్బు చెల్లించి విధిగా టికెట్ తీసుకుని, తమకు సహకరించాలని కోరారు. అడ్రస్ ప్రూఫ్ లేని పాన్ కార్డును ఉచిత ప్రయాణానికి ఉపయోగించలేరని సజ్జనార్ పేర్కొన్నారు. ఐడీ కార్డ్‌లో ప్రయాణికుల స్పష్టమైన ఫొటో, వారి చిరునామా రుజువు ఉండాలని కూడా చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు ఈ పథకానికి వర్తిస్తుందన్న ఆయన.. పాన్ కార్డుకు చిరునామా లేనందున ఉచిత ప్రయాణాని కి చెల్లుబాటు కాదని ఎక్స్‌లో తెలిపారు. జీరో టిక్కెట్‌ను జారీ చేయడం ప్రాముఖ్యతపై స్పందించిన ఆయన.. జారీ చేసిన జీరో టిక్కెట్ల సంఖ్య ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఆర్టీసీకి డబ్బు ఇస్తుందని చెప్పారు. మహిళలు జీరో టికెట్ లేకుండా ప్రయాణం చేస్తే సంస్థకు నష్టమని, కావున ప్రతి మహిళ కూడా జీరో టికెట్ తీసుకోవాలని సజ్జనార్ సూచించారు. టిక్కెట్టు తీసుకోకుండా ప్రయాణిస్తే.. చెకింగ్‌లో గుర్తిస్తే సిబ్బంది ఉద్యోగానికే ప్రమాద వస్తుందని.. జీరో టికెట్ తీసుకోవడానికి నిరాకరిస్తే రూ.500 జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు.

# మరోమారు అక్కసు వెళ్లగక్కిన కెటిఆర్



(మొదటి పేజి తరువాయి) సాక్షిగా నిరుద్యోగ భృతి ఇవ్వలేమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తప్పించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అప్పులు, శ్వేత పత్రాల పేరుతో తప్పించుకునే డ్రామాలు చేస్తుందని విమర్శలు చేశారు. దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మీతో పాటు సంక్షేమ కార్యక్రమాన్ని రద్దు చేస్తే లబ్దిదారులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని కెటిఆర్ హెచ్చరించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లపై బీఆర్ఎస్ ముఖ్య నేతల సమీక్షలో ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన మీటింగ్ జరిగింది. పార్టీ సీనియర్ నేతలు, నిజామాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలోని ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు అటెండయ్యారు. అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ ని పరిశీలిస్తే... పార్టీ ఓట్లవారీగా నిజామాబాద్ పార్లమెంట్ మొదటి స్థానంలో ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ కన్నా బీఆర్ఎస్ ఫస్ట్ ప్లేస్ లో ఉందన్నారు. ఎంపీ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉందన్నారు. అసెంబ్లీ ఫలితాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం... గట్టిగా కొట్లాడాలన్నారు కేటీఆర్. ఎంపీ ఎన్నికల్లో విజయం సాధించాలన్నారు. బీఆర్ఎస్ కు ఎన్నికల్లో గెలుపు, ఓటములు కొత్త కాదన్నారు.

**Edited, Printed, Published & owned by** ***GOSUKONDA PRUDHVIRAJU***, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
**Printed at** ***Panidhar PUBLICATIONS.*** Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, ***Editor: GOSUKONDA PRUDHVIRAJU***,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in